# రెండు గదులు

ఆఫీసుపని పూర్తి అయిందనిపించుకొనేటానికి ఆరయింది. సినిమాకు వెడదామనే ఉద్దేశ్యంతో వాసు తొందరగా హోటలుకెళ్లి భోజనంచేసి హాలుదగ్గఱ హాజరయి టైము చూసుకుంటే ఏడయింది.

"బిగిన్ అయి ఎంతసేపయింది?" అడిగాడు బుకింగ్ ఆఫీసులో ఉన్న అతడిని.

"ఇప్పుడే. పేర్లు చూపించడం అయింది సార్!" అన్నాడు వాడు.

టికెట్ తీసుకుని హాలులోకి దారితీశాడు ఇంచుమించు. బ్యాటరీ లైటుతో ఒకడు ప్రత్యక్షమయి అన్ని సీట్లు గాలించి ఒకటి కాళీగా ఉండటంచూచి అందులో కూర్చోమని చెప్పి వెళ్లిపోయాడు. వాసు కూర్చున్నాక పక్క సీటులోకి చూస్తే యెవరో యువతి తదేకంగా స్క్రీన్ కేసి చూస్తూ కనిపించింది!

పదినిముషాలు గడిచాక యెవరో ఆజానుబాహువు వాసు కూర్చున్న దగ్గఱకు వచ్చి హీరోలా పోజుపెట్టి "ఇక్కడ ఈవరకే నేను కూర్చున్నాను మిష్టర్!" అన్నాడు.

"ఇప్పుడు నేను కూర్చున్నాను కనిపించటం లేదా సార్!" అన్నాడు నెమ్మదిగా.

పక్క యువతి నోట్లో గుడ్డకుక్కుకుని అదేపనిగా నవ్వుతూంది.

ఆ వ్యక్తికి పెద్ద షేమ్ ఫీలయినట్లయి "నా సీటు కాళీచేసి యింకోచోటకి సర్దుకోండి" అన్నాడు.

దానికి వాసు "క్షమించండి. ఈ సీటు మీదనని నాకింతకుపూర్వమూ తెలియదు, ఇప్పుడు మీరు చెప్పాక కూడ అదేవిటో తెలియటంలేదు" అన్నాడు.

"కూర్చోవయ్యా యెక్కడో అక్కడ" అంటూ వెనకనుంచి కేకలేస్తున్నారు.

"మీ రిందాకా యిక్కడ కూర్చున్నారా?" ఆమె ప్రశ్నించిందా పెద్దమనిషిని.

"ఎస్ మేడమ్!" అన్నాడు వాడు.

"పోనీ యిప్పుడు మునిగిపోయిందేముంది; అదిగో అక్కడకు వెళ్ళి కూర్చోండి" అని తెలియపర్చింది.

"హుం. నమస్తే!" అని వాడు వెళ్ళిపోయాడు చరచరా.

"బ్రూట్" అంది ఆమె.

"అలా అంటున్నారేమండి?" అడిగాడు వాసు.

ఆమె గట్టిగా నవ్వి "ఇందాకా అనలతడిక్కడ కూర్చోలేదండీ!" అంటూ మళ్లా నవ్వింది.

"మీకంటె ముందు వచ్చి కూర్చుని మళ్లా మీరు వచ్చేలోగా బయటకు వెళ్లాడేమో!" అనుమానం వ్యక్తంచేశాడు.

"అసంభవం; అలా జరగదు. నే నసలు చాలా ఎర్లీగా వచ్చి ఇక్కడ కూర్చున్నాను."

వాసు ఇంక సంభాషణ పెంచక చిత్రం చూడటంలో నిమగ్నుడయ్యాడు.

"రామకృష్ణ"

మధ్య మధ్య తన చేతిమీదకు ఆమె చెయ్యి వాలేది అతి సున్నితంగా. ఇదీ ఇది బాగోలేదని చేతులు వడిలో పెట్టుకుని కూర్చున్నాడు.

ఇంటర్వల్ యిచ్చారు. లైట్లు ఆన్ చెయ్యబడ్డాయి. ఆమె అటూ యిటూ చూస్తూంది.

"మీపేరు పద్మమణి కాదూ?" అడిగాడు వాసు.

ఆమె ఆశ్చర్యపడి "అరె! మీకెలా తెల్సు నాపేరు?" అంటూ వాసు కేసి చూసింది.

వాసు నవ్వుతూ "కంగారుపడబోకండి. ఈ లేబులుమాలు చెప్పింది మీ పేరు నాకు" అంటూ ఆమె కందించాడు.

ఆమెకూడ చిన్నగా నవ్వి "థాంక్సు" అంటూ తీసుకుంది.

వాసు ఆమెను పరీక్షగా చూశాడు. రెండు జడలు వేసుకుంది. ఏవో తెల్లటి పూలు జడలో అవుపించాయి. ఆకర్షణీయమైన కళ్ళు, అందమైన మొహం, చామన చాయ శరీరం. హిందుస్త్రీకి సహజంగా చెప్పబడ్డ కట్టూబొట్టూ ఆమెలో చూడవచ్చు.

"మీ పేరుమరి చెప్పరూ?" అడిగిందీసారి.

"వాసుదేవరావు. స్నేహితు లందరూ సింపిల్‌గా వాసు అంటారు."

"ఓహో" అంటూ ఊరుకుంది.


కాఫీ తెప్పించింది. ఒక కప్పు అతడి కందించి తానొకటి తీసుకుంది. వాసు పైసలివ్వబోతే వారించి తనిచ్చేసింది. కొస్తనొచ్చుకున్నాడు తను ఆ సాహసం చెయ్యలేకపోయినందుకు.

సినిమా అయ్యాక యిద్దరూ బయటికి వచ్చారు. ఒకళ్ళకొకళ్ళు నమస్కారాలు చేసుకుని యిళ్ళమొహాలు పట్టారు.

లోపలి గదిలోకి వెళ్లి ఒక గ్లాసుడు మంచినీళ్లు కూజాలోవి తీసుకుని త్రాగి ముందుగదిలోకి వచ్చి పక్కమీద వాలాడు. పద్మమణి గురించి అనుకోకుండానే ...
...



డిప్యూటి రక్షణమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య తమ కుమార్తె చి॥ సౌ॥ దివ్యజ్ఞాన సరోజినీదేవి (బి. ఏ.) ని, చి॥ కె. ఎల్. వరదరాజన్ (ఎస్. బి, సి. టెక్నాలజీ, ఫిలడెల్ఫియా — కోయంబత్తూరు విజయలక్ష్మి మిల్సు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఎల్. బాలకృష్ణనాయుడు సోదరుడు) కు ఇచ్చి ఆగస్టు 21వ తేదీన న్యూఢిల్లీలో వైభవంగా వివాహం జరిపారు. భారతప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులు, సుప్రీంకోరు జడ్జీలు, ఆంధ్ర, మద్రాసు ముఖ్యమంత్రులు, కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ మున్నగువారు వివాహానికి హాజరై వధూవరుల నాశీర్వదించారు. ఫొటోలో ఎడమనుంచి: శ్రీ కె. రఘురామయ్య, బక్షీ గులాంమహమద్, శ్రీమతి రఘురామయ్య, పండిట్ నెహ్రూ, వధువు, వరుడు.




## తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయ కమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు అపన్నుని చేయును. ప్రధమదశలో శారీరక మానసికశ్రమ అకు యిష్టగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము. తొడల్లో తిమ్మిరి. నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం. ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో వగుళ్లు తూకంతగ్గడం. శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, తీయు గడ్డలు రాచ పుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండివివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనాని వైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థ ముల, ప్యాకావిత క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు పగావికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించ వచ్చును. దీనికి ప్రత్యేకపధ్యము లేదు. నిరాహార ముతో మండే అవసరంలేదు. రోగులు పుష్టికర మైన ఆహారము తినేందుకై రోగులు యిదివర కటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కర పత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

VenusResearch Laboratory (A.P.W)
P. O. Box No. 587, Calcutta

## రెండు గదులు

జీవితంలో అనేకమంది యిలాగే తారస పడుతుంటారు. వాళ్ళిట్టేకలిసి అట్టే మాయ మవుతుంటారు. ఇది తనకు బాగా అనుభవ మైన విషయమే...కాలేజీలో బి.ఏ. చదువు కుంటున్నప్పుడు క్లాస్ మేట్ గా పార్వతి పరిచయమయింది. తన రూముకి వచ్చి తన గిలిపిచేష్టలతో చికాకుపర్చేది. ఎంతో చలాకీగా చనువుగా ప్రవర్తించేది. మరి కారణం యేమిటో తెలియదుగాని చదువు మధ్యలోనే ఆపుచేసి ఆపట్నమే విడిచి యెక్కడికో వెళ్ళిపోయింది......అలాగే మిత్రుడు మధుసూదన్ కూడ రెండేళ్ళయింది కన్పించి, ఇక్కడే హైదరాబాదులోనే యెక్కడో పనిచేస్తున్నట్లు తెలుసు. కాని యెక్కడని వెదకగలడు తను...ఇలా ఉంది పరిచయస్థుల సంగతి. వాళ్ళు పరిచయం కావటానికి కారణం, ఆవాతావరణం వేరు. ఇక యీ పద్మమణి ప్రవేశం విలక్షణంగా ఉంది. తన్ను కుర్చీ కాళీ చెయ్యమన్న వ్యక్తితో యెంతధైర్యంగా మొండిగా మాట్లాడింది? ఆమెనుగురించి తను చిత్రించు కున్నది. ఎవరితోనయినా నిరాఘాటంగా మాటాడగలదు; ఆమాటలతో యెదటివారిని ఆకర్షిస్తుంది, అవమానిస్తుందికూడ. సహజ సౌందర్యం ఆమెలో ఒక మెరిట్ గా భావిం చాడు. మనస్సు సహజంగా అందాన్ని ఆకాంక్షిస్తుంది. ఆ అందం అనేదాన్ని ఒక విధంగా నిర్వచించటం కష్టం.

ఆమెను కలుసుకున్ననాటినుంచి తిరిగీ ఆమెనుకలుసుకుని మాటాడాలనితహతహగా ఉండేది. కన్ను తెరచిన కన్ను మూసిన ఆమె రూపే మెదులుతున్నది. ఆమెమాటలను పున శ్చరణ చేసుకుంటుంటే యేదో చెప్పలేని అనుభూతి కల్గుతుండేది. మళ్ళీ ఆమె తనకళ్ళు వెటాడేవి. తనపిచ్చికాకపోతే అలాకన్పిస్తే యింకేం!

ఒకవారం గడిచాక ఆరోజున మునిసి పల్ రేడియోదగ్గర కూర్చుని యేవోపాటలు వింటున్నాడు.

"నమస్తే వాసుగారు!"

ఈమాటలకు ఉలిక్కిపడి అటుచూచి పద్మమణినిచూచి లేచినిల్చున్నాడు.

"ఏమిటో దీర్ఘంగాఆలోచిస్తున్నారు?" అడిగింది.

వాసు సిగ్గిలపడి "తమగురించే ఆలో చిస్తున్నా"నుఅన్నాడు.

"ఓ, మీ రబద్ధం ఆడుతున్నారు"

"లేదు మేడమ్! ఒకసారి కలిసినవారు మళ్లా పత్తాలేకపోతే యీ మనిషి అవస్థ యెలాఉంటుందో మీరే ఊహించండి"

ఆమె నవ్వుతెచ్చుకుని "నాగురించే మీ రాలోచిస్తుంటే మిమ్మల్ని నేను అభి నందించి, ధన్యవాదాలు చెప్పకోకుండా ఉండలేను...ఆఁ నేను. వెళ్ళిపోవాలి. మీ ఎడ్రసు యివ్వడానికి అభ్యంతరం లేదేమో!" అదోలా చూచింది.

ఒక కాగితంమీద తన పూర్తిఎడ్రసు రాసి యిచ్చాడు. తను ఆమె ఎడ్రసు అడగటానికి సాహసించలేకపోయాడు.

ఒక పదిరోజులవరకు మళ్లా ఆమె దర్శ నాలే లేవు. ఆమె విషయం తనలో పాతబడి పోయింది కూడ.

ఒక రోజున తలవనితలంపుగా పబ్లిక్ గార్డెన్సులో మధుసూదన్ కన్పించాడు. పట్టుపట్టి రూముకు లాక్కొచ్చాడు. చాల కాలానికి కలిశాడు. వాసు ఆనందానికి అవధి లేకపోయింది.

తలుపు తాళంతీస్తూ "నా కేమిటో ఈ నగరం అంతా క్రొత్త. ఏమీ తోచడం లేదనుకో...దా" అంటూ లోపలికి నడిచాడు.

మధు లోపల అడుగుపెడుతూ అంతా ఒకసారి కలయ చూచాడు. అవి రెండు గదులు సామానంత చెప్పుకో దగ్గదిగా లేదు. ఒక మూల ట్రంకుపెట్టె, దానిపై బెడ్డింగూ ఉన్నయ్. హాంగర్సుకు కొన్ని బట్టలు తోరణాలులాగా వ్రేలాడుతున్నవి. ఇక వెనక గదిలో కూజా తప్ప అంతా కాళీ... వాసు చాపవేసాడు. మధు దానిమీద కూర్చుంటూ "రెండుగదు లెందుకు తీసు కున్నావ్ వాసు?" అడిగాడు.

వాసుకూడ కూర్చుని "ఏం చెయ్యమం టావ్ మధూ! ఇంచుమించు అన్ని గూడాలు తిరిగేసాను రూముకోసం. ఇక్కడ రూము సంపాదించడం అంటే కాళ్ళకు బలపాలుకట్టుకుని తిరిగినా ప్రయో జనంలేదని తేలింది. కొద్దిరోజులవరకూ హోటలులోనే లాడ్జింగ్ కూడ. ఒకచోట రూముందన్నారు, చూపించారు. బాగానే ఉంది. నెలకెంత చెల్లించాలో అడిగితే నలభైరూపాయలన్నాడామహానుభావుడు. ఇలాగే చాలచోట్ల జరిగింది. ఒకోచోట మీ యింట అద్దెకు రూము ఉందా అని అడిగితే ఉద్యోగాలో యేదో కసిరేసి పొమ్మనేవారు" అంటూ ఆగాడు.

మధు నవ్వి ఊరుకున్నాడు.

"ఆఖరుకు ఈ యింటికి వచ్చాను. రెండు గదులు ఉన్నాయన్నారు. ఒకదాంట్లోంచి మరో దాంట్లోకి దారి. అందుకనే వాటిని వేరుచెయ్యడం వార్కి యిష్టంలేదు; నేను వాటిని వేరుచేయిద్దామన్నా ఒప్పుకోరని తెల్సు. రెంటికీ యిరవైరూపాయ లిస్తు

న్నాను విధిలేక...రాత్రి లైటు ఆర్పుకుని పడుకుంటే యేమిటో భయంభయంగా ఉంటుంది. ఒక్క మనిషిని రెండు గదులలో" అన్నాడు.

మధు అడిగాడు "మీ ఆఫీసులో పని చేసే యెవరినైనా చేరదియ్యాక పోయావ్?" అని

"వాళ్లు మనల్ని అడిగినప్పుడు చెప్తే బావుంటుందిగాని, మనం అడుగుతే అంత బాగోదని ఊరుకున్నాను. తీరా అడిగాక మాటగోటుపోవాల్సి వస్తుందేమో అని"

"అది నిజమేలే" అంటూ ఒప్పుకున్నాడు మధు.

ఒక గంటవరకూ ఉండి మధు వెళ్ళిపో నిశ్చయించుకుని "ఎవరైనా జతగా చేర్చుకునేటప్పుడు కొంత ఆలోచించి మాత్రం చెయ్యి. దూకుడుగా నిశ్చయిస్తే తర్వాత అవకతవకలకు పాలవాల్సి వస్తుంది" అంటూ హెచ్చరించాడు.

వాసుకు మధు చెప్పినది నిజమే అనిపించింది. అయినా యింతవరకూ ఒకర్ని చేర్చుకునే బుద్ధి తనలో ప్రవేశించలేదు కూడా. ఇలా ఒంటరిగా ఉంటేనే చాల స్వేచ్ఛగా ఉంది. తల్లీతండ్రీ అంతో తన పాట్లు తన్ను పడమని వదిలేశారు. అయినా నిల్దొక్కుకోగల్గాడు. ఒకటో తారీఖు వచ్చేటప్పటికి వందరూపాయలు చేతిలో పడతాయి. ఇందులో ఒకరికి పంపాలనే పట్టింపులేదు. ఇష్టమయితే యింటికి పంపచ్చు, లేకపోతే లేదు. తనబాధ్యత తనకు తెలుసు. తనబాగుకూడ తను తెలుసుకోగలడు. దీనికి ఒకరి ఆజ్ఞతోటీ ఆదేశంతోటీ నిమిత్తంలేదు.

ఆరోజు ఆదివారం. ఉద్యోగస్థులకందరకు పండగదినంలాంటిది. వాసు పదింటికే హోటలుకువెళ్ళి భోంచేసి చక్కా వచ్చాడు. ఏదో నవల చదువుతూచదువుతూ నిద్రపోయాడు.

తలుపు యెవరో తట్టుతుంటే గభ్మున తెలివివచ్చింది. లేచి తలుపుతెరిచి యెదుట పద్మమణిని చూచి ఒకవిధంగా చకితుడయ్యాడు.

ఆమె చిన్నగా నవ్వి "లోపలకు రావచ్చా?" అని అడిగింది.

"రండి" అన్నాడు ఆశ్చర్యంనుండి కోలుకొని.

ఆ రోజున ఆమెకు తన అడ్రసు యిచ్చాడు. అది యిలా పరిణమిస్తుందని అతను భావించలేదు. ఆమె లోపలకువచ్చి బెడ్డింగ్ మీద కూర్చుంది. వాసు ఫ్లాస్కు తీసుకుని "ఇప్పుడే వస్తాను కూర్చోండి" అన్నాడు.

ఆమె వెళ్లిరమ్మన్నట్లుగా తల ఆడించింది.

వాసు పరిపరివిధాల ఆలోచిస్తుకుంటూ



# రెండు గదులు

యింతవరకూ బెడ్డింగ్ మీద పడిఉన్న నవలను చదువుతూ కూర్చుంది.

వాసు రెండు గ్లాసులలో కాఫీపోసి ఒకటి ఆమెముందు ఉంచుతూ,

"తీసుకోండి" అన్నాడు.

పద్మమణి కాఫీ పూర్తిచేసి గ్లాసు కింద ఉంచుతూ "నేనిలా అకస్మాత్తుగ రావటం వల్ల మీకాశ్చర్యం వేయటంలేదూ?" అడిగింది.

"ఆశ్చర్యపడటానికి ఇందులో యేంలేదే!" కొద్ది క్షణాలు యిద్దరూ మౌనంగానే కూర్చున్నారు.

పద్మమణి చటుక్కున అడిగింది "ఇందులో మీ రొక్కరేనా ఉంటూంటారు?"

"మీకెందు కనుమానం వచ్చిందో నాకర్థం కావటంలేదు."

పద్మమణి మందహాసపురస్సరంగా "రెండు గదులూ చూస్తుంటే-" అని అర్థోక్తిగా జవాబిచ్చింది.

దీనికి గట్టిగా నవ్వేసి గుమ్మంమీద చతికిలబడి "మీరలా సందేహిస్తారని నాకుముందే తెలుసు...అదో పెద్ద కథ, పాలకోసం రాయిని మొయ్యటం లాటిదే యిదీను. విడి రూము లెక్కడా దొరక్క యిది తీసుకోవలసి వచ్చింది. నెలయ్యేటప్పటికి యిరవై రూపాయాలు పోస్తున్నాను మామ్మగారి దోసిట్లో. నాకు రెండింటి అవసరం లేదు వాస్తవానికి; అయినా డబ్బు మాత్రం ఈయడం తప్పటంలేదు" అన్నాడు.

"అయితే చెడ్డ చిక్కే వచ్చిందే!" కొంత వ్యంగ్యధోరణిలో అని "విడిగా రూము రెండు కివ్వరుట?" అడిగింది మళ్లా జడ సవరించుకుని.


"రెండు గదులకు ఈ యిల్లు సృష్టించిన ఆ విశ్వబ్రహ్మ అవినాభావ సంబంధం యేర్పరిచి మరీ చక్కాపోయాడు. అది అతడి కిష్టమయి కావచ్చు, లేకపోతే మామ్మగారి యిష్టంమీదకూడ కావచ్చు. ఒకదాంట్లోంచి ఒకదాంట్లోకి ఎన్ట్రెన్సు. అందుకనీ ఆవిడ విడిగా యివ్వ తల్చుకోలేదు. నేను కూడ తప్పనిసరిగా ఆ నిబంధనకు బద్ధుడను కావల్సి వచ్చింది."

పద్మమణి ఒక్కక్షణం తల వంచుకుని కూర్చుని తర్వాత "మీ కెవరైనా పార్ట్నర్ గా చేసుకునే అభిలాష ఉందా?" ప్రశ్నించింది.

"ఉంది అంటే ఉంది; లేదంటే లేదు. ఎవరైనా రూము దొరక్క బాధపడుతూ ఉంటే తప్పకుండా ఆశ్రయం యిస్తాను."

"ఆ అభిలాష నాకే ఉంటే?" అంది చటుక్కున.

"ఓ నాకేం అభ్యంతరం లేదు. నెలకయేం



చిత్రం: కె. విజయ-విశాఖపట్నం

అద్దెలో మీరు మాత్రం సగం ముందు యిచ్చెయ్యాలి. ముందు యీనెల అడ్వాన్సు యివ్వండి?" అన్నాడు ఆమె వేళాకోళానికి అంది పుచ్చుకుని.

ఆమె వేనిటీబాగ్ తెరిచి అందులోనుంచి రెండు పది కాగితాలు తీసి "ఒకనెల అడ్వాన్సేమి కర్మం! రెండు నెలలది యిచ్చేస్తున్నాను. మళ్ళా యివ్వటానికి వీలుపడకపోవచ్చు. ఉన్నప్పుడు యిచ్చేయడం మంచిది" అంది అవి అతడిచేతిలో ఉంచుతూ.

ఇప్పుడు వాసు కాస్త శ్రుతి మించినట్లుగా భావించి "మీరు బాగా వేళాకోళం చేస్తారే! నే నేదో సర్దాకి అంటే యిచ్చేయడం కూడానా?" అంటూ తిరిగి ఆమె చేతిలో ఉంచబోయాడు.

పద్మమణి మొహాన్ని శాంతంగా మార్చుకుని "నేను నవ్వులాటకు అనటంలేదు వాసుగారు!... ఇన్నాళ్లుగాను హోటలులో ఉంటున్నాను రూము అంటూ దొరక్క. అక్కడి వాతావరణం ఆ ...

అంతా నాకు అసహ్యాన్ని కల్గిస్తున్నారు... నాకు రూము చూసిపెట్టటానికి యెవరున్నారు కనక...ఏదో యాదృచ్ఛికంగా కలిశాం, ఇంచుమించుగా ఒకళ్లనొకరం అర్థం చేసుకున్నాం. ఆత్మీయత అనవసరంగా యేర్పడదంటారు, యేదో జన్మాంతర సుకృతం ఉండితేనే గాని. ఆత్మీయత యేర్పడటం అంటూ తటస్థపడితే అది చిలవలూ పలవలూ యేర్పరచుకొని ఉన్నత స్థాయికి పోతుంది ... ఇదంతా యెందుకు గాని, మీ కేవిధమైన అటంకమూ ఉండకపోతే నాకో రూము యివ్వండి. నాకో రూము అవసరమైనా రెండుమూడు నెలల వరకే. బాగా ఆలోచనమీదట సమాధానం యివ్వమని ప్రార్థిస్తున్నాను" అని తిరిగీ పుస్తకం పేజీలు తిరగెయ్యడం ప్రారంభించింది.

వాసు ఒక్క అయిదునిముషాలవరకు నిర్విణ్ణుడిలా స్తబ్దుగా కూర్చుండిపోయాడు.



సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమును సంతానమును కలుగజేయును. అన్నిచోట్ల దొరకును. పీపా 2-8-0

కృష్ణాలేబరేటరీ బెజవాడ



Ravi Inks



రవి ఇంక్స్

రోఖబహుమతులతో అన్ని క్వాలిటి పెన్నులకు ఉపయోగమైనవి.

సోల్ ఏజంట్లు

న్యూస్టార్ & కో;
మద్రాసు-21.

స్టాకిస్టులు:
పెన్ కార్నర్ సుల్తాన్‌బజార్,
హైదరాబాదు (A P.)



పెరీరా వారి

షీమార్

కుటుంబానికంతా ఉపయోగపడు
దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి
విల్ ఫెడ్ పెరీరా ప్రైవేట్ లి.


# ★ రెండు గదులు ★

లాడుతున్నయ్ చెయ్యి వణుకుతూండటం వల్ల. ఆమె యింత ధైర్యంగా చొరవచేసి అర్థించినందుకు అభినందించాల్సిందే! తను ఆమెను చేర్చుకోడంవల్ల నష్టపోయేదేదీ లేదనిపించింది. ఆమెకో వెనకగది యివ్వవచ్చు, తను ముందుగది వాడుకుంటూ ఇక యిద్దరికీ సంబంధం ఒక ఎంట్రెన్స్‌లోనే. అదేమీ పెద్ద లెక్కకురాదు.. మధు మాటలు గుర్తొచ్చాయ్– ఎవరినైనా జతగా చేర్చుకునేటప్పుడు ఆలోచించిమాత్రం చెయ్యమని...ఆఁ; మధు ఛాదస్తం కాకపోతే యిందులో వచ్చే యిబ్బందేదీ తనకు కనిపించటంలేదు.

తలెత్తి పద్మమణికేసి చూచాడు. ఆమె కళ్ళు శ్రావణమేఘాలను జ్ఞప్తికితెస్తు అదేపనిగా కన్నీటిని వర్షిస్తున్నాయ్. బాధపడాడామె నా స్థితిలో చూచి "మణీ! ఏడుస్తున్నారా?.. ఛ! ఇంతదానికే! నేనామోదిస్తున్నానుగా. మీరువచ్చి ఉంటే నాకేవిధమైన ఆటంకంలేదని మనవి చేస్తున్నాను. రేపే వచ్చి ప్రవేశించండి. సరేనా?" అన్నాడు ఆమె ఆవేదనను తగ్గిస్తూ.

మళ్లా అన్నాడు "నాకొకటి అయోమయంగా ఉంది; మీరెందుకింత బాధపడుతున్నారో అనే. నేనసలు మిమ్మల్ని గురించి అనుకున్నది వేరు. ఇప్పటి మిమ్మల్ని చూస్తుంటే మీరెంత గంభీరంగా మాట్లాడుతారో అంత సులువుగా కరిగిపోతారని అర్థమయింది. దయచేసి మీకున్న బాధ యేమిటో!" అంటూ ఆగిపోయాడు.

పద్మమణి చేతితో కన్నీటిని తుడుచుకుని "నా బాధలు, నాకున్న పరిస్థితులు మీకు మరోసారి విన్నవించుకుంటాను. దానికిప్పుడు సమయంకాదు. పెద్ద బాధలు లేకపోయినా తమకున్న కొద్ది కష్టాలను పెద్దవిగా చేసి యెదటివారిదగ్గర చెప్పుకోడం కొంతమందికి అలవాటు. అలాగే బాధ లధికంగా ఉండికూడ ఆనందంగా కన్పిస్తూ మసలేవారు కూడా ఉండకపోరు. ఈ రెంటిలోనూ యేకోవకు చెందుతానో నాకే తెలీదు; అదిమీరే నిర్ణయిద్దురుగాని తర్వాత" అంది.

పద్మమణి రావటంలో యెంత ఉత్సాహంతో వచ్చిందో యిప్పుడంతకన్న అధికమైన విచారంలో మునిగిపోయిందేవిట అని బాధపడ్డాడు. మరి ఆమెకంత విషమ పరిస్థితులేవి జ్ఞాపకానికి వచ్చాయో అంటూ సమర్థించుకున్నాడు.

ఆ రెండు పదినోట్లు ఆమె చేతి కందిస్తూ "ఇవి ఉంచుకోండి అవసరానికి వస్తాయి. మీరు రాకుండానే మీ దగ్గర అద్దె ముక్కుపిండి వసూలుచేసేంత అధమాధముణ్ణికాదు" చిరునవ్వునవ్వి "నేను మిమ్మల్నలా అనుకోటంలేదుగాని, నాకిష్టమయ్యే ఇచ్చాను ఉంచండి. అంత అవసరమయితే మళ్లా తీసుకుంటాను" అన్నది.

వాసు ఒక్కసారిగా కృంగిపోయి "నే నంత హీనంగా అడిగి మీ దగ్గర డబ్బు తీసుకున్నానే అని అస్తమానం బాధపడాల్సి వస్తుంది. అంత ఇది నాలో లేదు. కాని ఉన్నట్లుగానే నిరూపిస్తుంటుంది యీ సంఘటన" అంటూ తలవంచుకున్నాడు.

"అయితే ఇలా ఇవ్వండి" అంటూ అతడి దగ్గరనుంచి ఆ నోట్లు తీసేసుకుంది "వెళ్లొస్తానుమరి" నమస్కారం చేసింది.

"రేపు సాయంత్రం అయిదు దాటాక రూములోనే ఉంటాను. మీ సామానుతో చక్కారండి" అన్నాడు ప్రతి నమస్కారం చేస్తూ.

"అలాగే" అంటూ వెళ్లిపోయింది.

ఆ విచిత్రపు వ్యక్తిగురించి వింతవింతగా ఆలోచించుకుంటూ అలాగే ఆమె వెళ్లేకేసి చూస్తూ నిలబడిపోయాడు అతను.

పద్మమణి రూములో ప్రవేశించి పదిహేనురోజు లయిపోయిందప్పుడే. ఈ పదిహేను రోజులలోను వాసు కొన్ని గుక్కర సంఘటనల నెదుర్కోవల్సివచ్చింది. ఇంటి మామ్మగారు ఉండబట్టలేక అడిగేసింది—"ఆ అమ్మాయి మీ ఆవిడ అనుకుంటాను చక్కనిచుక్క; చందనపు బొమ్మలాగుంటుంది. అదృష్టవంతుడివి నాయనా!" అంటూ.

కాదని చెప్తే యేం ముప్పు వస్తుందో అని యెటూ స్థిరంగా ఆవిడకు సమాచారం ఇవ్వక గోడమీద పిల్లిలా తప్పుకున్నాడు.

తనతోపాటు వర్కు చేస్తున్న కొల్లీగ్కూడ యేదో పనిమీద రూముకివచ్చి మామ్మగారి లాగానే అవస్థలో పడ్డాడు. ఏదో సర్ది చెప్పి అతణ్ని వదుల్చుకోవటం అయింది.

అనుకున్న విధంగానే పద్మమణికి వెనక గది ఇచ్చి యేర్పాట్లు అన్నీ చేసాడు. సర్వసాధారణంగా మధ్యతలుపులు చేరవేసుకునే ఉంచుతారు. దానివల్ల వెనకగది వెలుతురుకు ఆటంకం ఏమీ లేదుకూడ; కిటికీ కావల్సినంత వెలుతురును ప్రసాదిస్తుంది అన్ని హంగులూ అద్వయం బాగానే యేర్పరచుకున్నారు. చిక్కంతా ఒకచోటే—మగా, ఆడ భేదం ఉండటంవల్లనే!...పద్మమణి యేం చేస్తుందో యింతవరకు వాసుకు తెలియదు. తను పదింటికి ఆఫీసుకు వెళ్ళిపోతాడు విధిగా. అప్పటికి ఆమె రూములోనే ఉంటుంది. తను ఆఫీసునుంచి అయిదింటికి తిరిగి వస్తాడు. అప్పటికి యే డిటెక్టివ్ నవల చదువుతూనో ఆమె కన్పిస్తుంది, మరి ఈ

# రెండు గదులు

(గతవారం తరువాయి)

మధు ఆదివారం తొమ్మిదిగంటలకు వాసు రూముకని బయలుదేరాడు. వాసు అప్పుడే ఇక్కడకు వచ్చి రెండునెలలు దాటింది. అప్పటినుంచి తనింటికి డిన్నరికు ఆహ్వానిద్దామని అనుకుంటూనే ఉన్నాడు. కాని జాప్యం అయిపోయింది ఆహ్వానించటంలో. తను అతడితో తీరికగా మాట్లాడే వదే లేదు. ఇవాళ ముఖ్యంగా అతడిని పట్టుపట్టి యింటికి తీసుకువెళదామని యెంతో ఆత్రంతో బయలుదేరాడు. తీరా గుమ్మం ముందు నిల్చుని లోపల ఉన్న దృశ్యానికి చకితుడయ్యాడు. వాసు పద్మమణి ఒకేసారి మధు కేసి చూశారు.

"నువ్వా!" అన్నాడు ఒక్కసారి మధు పద్మమణిని చూచి.

"ఆఁ. నేనే" అంటూ లోపలగదిలోకి వెళ్ళిపోయి తలుపులు చేర వేసుకుంది.

వాసు మధును, వెళ్ళే పద్మమణిని ఒక్క క్షణం వరకూ చూస్తూ కూర్చుండి పోయాడు. ఆఖరుకు "రా మధూ!" అంటూ ఆహ్వానించాడు.

మధుగుమ్మంముందే నుంచుని ఉత్సాహం తెచ్చుకుని "ఏంలేదు వాసూ! చాలరోజులయింది నిన్ను చూసి అని చక్కా వచ్చాను" అన్నాడు. మాటలు తడబడ్డాయి కూడ.

వాసుకంతా అయోమయంగా ఉంది. "రా లోపలకు రా" అన్నాడు మళ్ళా. మధు లోపలకు వచ్చి బెడ్డింగుమీద కూర్చున్నాడు. ఇద్దరి అవస్థ ఒకే మోస్తరుగా ఉంది. ఎవరూ యేవిధంగానూ మాటాడలేక పోతున్నారు.

ఎవరి భావాలలో వాళ్ళు మునిగి తేలుతున్నారు.

ఆ భీకర నిశ్శబ్దాన్ని భరించలేక మధు లేచి నిల్చుని "చూసి పోదామని వచ్చాను. అప్పుడప్పుడ వుపిస్తూండు భాయీ! అంతే. అంతకు మించి యేంలేదు. వస్తాను" అంటూ రెండడుగులు వేశాడు. డిన్నర్‌కు ఆహ్వానిద్దామనుకుని వచ్చినవాడు ఆమాటే మర్చిపోయాడు.

మధూ యెందుకు వచ్చినట్లో యెందుకు పోతున్నట్లో బుర్రబద్దలు కొట్టుకున్నా అర్థమయింది కాదు వాసుకు. వెడుతున్నానంటే అభ్యంతరం చెప్పలేకపోయాడు మరి.

చేర వేయబడ్డ తలుపులు తెరువబడ్డాయి.

"ఆగండి" అనే మాటలువిని మధు వెనుతిరిగాడు.

వాసు, మధులిద్దరూ పద్మమణి కేసి చూచారు. ఏడ్చి ఏడ్చి ఆమెకళ్ళు వాచిపోయాయి. జుట్టు రేగిపోయింది. చెక్కిళ్ళ మీద కన్నీటిచారలు స్పష్టంగా అవుపిస్తున్నయ్. ఆమె యీసారి వాసును ఉద్దేశించి "మీకు మతి లేనట్లుందే! ఇంటికొచ్చినవాళ్ళ హితుల నిలాగేనా మన్నించేది?... మంచి మాటలు చెప్పి పంపటం మంచివారి లక్షణం కాదు. ఉండమనండి ఆయన్ను, కాఫీతాగి

రామకృష్ణ

వెడతారు. పదినిముషాల్లో పట్టుకువస్తాను. స్టౌ వెలిగించేయడం కూడ అయిపోయింది" అంటూ లోపలకు వెళ్ళిపోయింది.

మధు ఆమాటల కొక యంత్రం మాదిరిగా వెనుతిరిగి వచ్చి బెడ్డింగ్ పై కూర్చున్నాడు.

పద్మమణి మాటలకు వాసు నిజంగా గాభరాపడిపోయాడు. తన్ను యీ వరకు ఆమె యింతలా మందలించలేదు. మధుయేం



"స్వామీ! ఆ పెట్టేదేదో కాస్త క్రాప్ చెరగకుండా పెట్టండి"

(ఎమ్. శంకర్రావు, అనకాపల్లి)

నొచ్చుకుంటాడో అనుకుంటూ తలవంచుకుని కూర్చున్నాడు.

రెండు గ్లాసులలో కాఫీ తెచ్చి వారి ముందు ఉంచి తిరిగీ లోపలకు వెళ్ళిపోయింది. మళ్ళా తాగకపోతే యెక్కడ చూస్తుందో అనే భయంచేతనో ఎందుకోగాని మధు మారు మాటాడకుండా వాసుకంటె తొందరగానే కాఫీ తాగేసి లేచి "వెళ్ళొస్తాను వాసు!" అని అతడే సమాధానంకోసం యెదురు చూడకుండానే కనుమరుగయ్యాడు.

ఆ క్షణంనుంచి పద్మమణిలో యిదివరకటి ఉత్సాహం, చలాకీ అన్నీ మాయమయిపోయినట్లు అయిపోయాయి. ఆమెలోని యీ మార్పుకు దారులు ఊహించలేకపోయాడు వాసు. అసలు పద్మమణి, మధు ఒకర్నొకరు చూచుకోడంతోటే యెందుకంత బిత్తరపోయారో తెలీటంలేదు. మధు యీసారి యెక్కడయినా కన్పించినా ముభావంగా రెండు ముక్కలు పల్కి వెళ్ళిపోతున్నాడు. పద్మమణికూడ తనపట్ల మూకీభావంతోటే ప్రవర్తిస్తూంది. ఏదో తపనతో సతమతమవుతూన్నట్లు అవుపించేది. ఇదివర కామె కాలకృత్యాల నన్నిటిని చాల తొందరగా నిర్వర్తించుకునేది. ఇప్పుడు లేచేటప్పటికే యేనిమిదయిపోతూంది. తనే ముందులేచి స్టౌ వెలిగించి కాఫీ పెడుతున్నాడు కూడ. అప్పుడిహ ఆమెను లేపేవాడు. ప్రతి విషయంలోను చాల పరాకుగా ప్రవర్తిస్తూంది. మధూ పద్మమణీ, వాళ్ళిలో వాళ్ళు యేం బాధపడినా మధ్యే తనకు సంకట పరిస్థితి యేర్పడింది వాళ్ళ మనస్తత్వాలు జీర్ణించుకోలేక. పద్మమణి అన్నమాటలకు నొచ్చుకుని మధు తనమీద కక్ష సాధించటానికి ప్రయత్నిస్తూన్నట్లుగా అతడి ప్రవర్తనను బట్టి అర్థమయింది. ఒకరు చేసిన తప్పిదానికి మరొకరు ప్రతిఫలం అనుభవించటం యిదే తొలిసారిగా తెలుసుకున్నాడు.

ఆ రోజు సాయంకాలం అయిదుగంటల ప్రాంతాన వాసు ముందుగదిలో కూర్చున్నాడు సాలోచనగా. పద్మమణి లోపల గదిలో ఉంది.

"సలాం సాబ్!"

ఆ కేకకు వీధిలోకి చూచాడు వాసు.

"సలాం సలాం" అని "ఏం పనిమీద వచ్చావు?" ప్రశ్నించాడు లేచి నిల్చుని.

"అమ్మగారూ వున్నారా?" ప్రశ్నించాడు వాడు.

"ఏ అమ్మగారు?" అడిగాడు వాసు కాస్త చిరాకుగా.

"మణమ్మగారు"

వాడి ఆకారం చాలా నీచంగా ఉంది. గళ్ళ లుంగీ, చిరిగిపోయిన లాల్చీ వేసుకున్నాడు, ఎఱ్ఱటి టోపీ ఒకటి వికృతంగా కన్పించింది. అన్నిటికీ మించి వాడి రంగు

ఆహారం తిన్నతరువాత

కడుపు నొప్పితో



మీరు బాధపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్శ్చర్‌తో
చిరస్థాయైన
నివారణనుపొందండి.

ఎక్కువ పని, మానసిక ఆందోళన జీర్ణావయవములను నీరసపరచి అజీర్ణమును ఆహారం తిన్న వెంటనే కడుపు నొప్పిని కలిగించును.
హ్యూలెట్స్ మిక్శ్చర్ తిన్న ఆహారమును కరిగించి జీర్ణముచేయుటకు సహాకరించును. కడుపులో మంటను పుట్టించే ఆమ్లములనుండి రక్షించి కడుపునొప్పిని అతి శీఘ్రముగా నివారించును.
ప్రపంచమంతటా 80 ఏళ్ల బట్టీ డాక్టర్లు శిఫారసు చేస్తున్నారు.
పిల్లలకు: హ్యూలెట్స్ మిక్శ్చర్ పిల్లల పొట్టకు సంబంధించిన అన్ని జబ్బులకు శ్రేష్ఠమైన నివారిణి. రెండు మూడు చుక్కలు, వెంటనే ఉపశమించును.
అజీర్ణ విరేచనములకు నల్లమందు కలపిన హ్యూలెట్స్ మిక్శ్చరును వాడుడు. హ్యూలెట్స్ మిక్శ్చర్ నల్లమందుతోను నల్లమందు లేకుండాను కూడ లభించును.




హ్యూలెట్స్ మిక్శ్చర్

సి. జె. హ్యూలెట్స్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
80/A నయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-3





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దశనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా ఖర్చుపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.




కారు నలుపు, రాక్షసిబొగ్గు నయం. పొట్టి మనిషి యెవడో వచ్చి మణమ్మ కావాలంటాడేమిటి అని ఆశ్చర్యపోయాడు.

పద్మమణి వారి సంభాషణ వినిపించి ముందు గదిలోకి వచ్చింది. బొమ్మలా నిలబడిపోయింది. నోట మాట రాలేదు.

“సలాం మణమ్మా!” అన్నాడా వ్యక్తి.

వాసు పద్మమణిని చూచి గాభరా పడిపోయాడు,

“మణీ! ఎవరో వచ్చారు” అన్నాడు సూటిగా చూస్తూ.

పద్మమణి లేని ఉత్సాహాన్ని అభినయిస్తూ “మీ కిన్నాళ్లుగా నే నేమి చేస్తున్నానో చెప్ప లేదుకదూ? మీరు అడుగనూ లేదు, ఈయన ప్రైవేట్ డిటెక్టివ్ రమణ. ఈయన దగ్గరే నేను అసిస్టెంటుగా పనిచేస్తున్నాను ...ఆఁ ఈయనిలాంటి వేషాలే వేసి అందరి గొంతుకలూ కోస్తుంటారు. అంతే నేరస్థులకే లేండి” అంటూ గబగబా చెప్పేసింది.

కాబోలు అనుకొని వాసు “రండి లోపలకు” పిలిచాడు.

పద్మమణి మళ్లా వాసును చూసి “ఈయ నిప్పుడో పెద్ద కేసు గురించి అమాకీ తీస్తున్నారు లేండి” అంది.

ఆ వ్యక్తి తల ఆడించాడు. అవు నన్నట్లుగా.

అతడు లోపలకు వచ్చి “నీవల్ల యిప్పుడో పని కావలసుంది. బయటకు రా” అన్నాడు పద్మమణితో ఆజ్ఞాపించే ధోరణిలో.

అతడు ముందు నడిచాడు.

“ఇప్పుడే వస్తాను వాసు! పది నిముషాలలో” అంటూ నీరసంగా నవ్వి వాడి ననుసరించింది.

ఏపుట్టిలో యే పాముందో చెప్పటానికి యెవరికీ సాధ్యం కాదు. ఇప్పటివరకూ పద్మమణి ఒక సాధారణ యువతిగానే తన హృదయంలో స్థానం యేర్పరచుకొంది. కాని యివాళీ పరిస్థితినిబట్టి ఆమెది ‘పరిశోధక నైజం’ కూడా అని తేలింది.

పద్మమణి అస్తమానం డిటెక్టివ్ నవలలు చదువుతూండటం వాసు చూస్తున్నదే, కాని దాని వెనక ఉన్న అంతర్యం యివాళ ఆమె ముఖతః వింటేగాని అవగతం కాలేదు. ఆమె నాదారి త్రొక్కించాడు భగవంతుడు; అందుకని ఆ వైపుకే ఆమె మనస్సు అస్తమానం మొగ్గుచూపుతుంటుంది.

పదినిముషాలలో వస్తానన్నది అరగంట గడిచినా రాకపోయేటప్పటికి యేమిటో తెలియని ఆత్రం కలుగుతూంది. ఆమెకూ తనకూ మధ్య వాస్తవానికి ఉన్న సంబంధం

గాని బంధుత్వంగాని యేం లేదు. కాని ఒకరి కోసం మరొకరు తపించటంలోని అర్థం యేవిటో!

హుఠాత్తుగా గంటతర్వాత పద్మమణి వచ్చింది. వస్తూనే లోపలి గదిలోకి వెళ్ళిపోయింది. ఒక్క క్షణం తర్వాత "మణీ!" అంటూ పిలుస్తూ లోపలి గదిలోకి వెళ్లాడు. ఆమె పక్కమీద దొర్లుతూ వెక్కి వెక్కి యేడుస్తూంది. వాసు క్షణం ఆమెను పలకరించలేదు.

దగ్గరకు వెళ్లి ఆమె వదనంమీద ఆప్యాయంగా చెయ్యివేసి "ఏం జరిగింది మణీ!" అంటూ తట్టాడు.

ఆమె లేచి కూర్చుని ఉబికి వచ్చే దుఃఖాన్ని నిగ్రహించడానికి విఫలప్రయత్నం చేసి రెండు చేతులతో ముఖాన్ని తుడుచుకుని "నువ్వా! అబ్బే; ఏం జరగలేదు... ఏదో యిలా బాధపడుతూండటం నాకు అలవాటే అయిపోయింది. దీనికై పెద్ద పట్టించుకోకు" అంది స్తిమితంగా కూర్చుని.

ఆమె ఏకవచనంలో సంబోధించటం యిదే తొలిసారి! అలా సంబోధించి మాటాడుతుంటే నే తన కానందం కలిగింది.

వాసు చేతిలోకి చేతిని తీసుకుని "పట్టించుకోకు అంటే తీరిపోయిందా మణీ!... నేను నీగురించి యెంత బాధపడుతున్నానో నీకు తెలీదు. నువ్వొక్క పది నిముషాలలో వస్తానని గంటకయినా రాకపోయేటప్పటికి నేను అనుభవించిన ఆ వేదన యింతా అంతా కాదు. ఎందుకు నీగురించి నే నింత శ్రద్ధతీసుకోవాల్సి వస్తుందో నాకే అర్థంకాదు. నీ బాధలు నేను విని పాలు పంచుకోడానికి నోచుకోకపోతున్నానే అని తెల్సుకునే టప్పటికి నా మనస్సు ఆలోచన చెయ్యలేక నీరసస్థితికి వస్తూంది. ఇద్దరం రూములో పార్ట్నర్సు అయ్యాం. జీవితాన్నే యిద్దరం ఒకరికష్టాలలో మరొకరు భాగం తీసుకుంటూ ఆనందానికి అవకాశం చిక్కినప్పుడు యిద్దరం ఏకంగా అనుభవించాలనే నిర్ణయానికి కూడ వచ్చాను" అంటూ ఆగాడు.

ఈ మాటల కామెకు పెద్ద ఆనంద మేమీ కల్గలేదు; పైగా మరీ కృంగిపోతూ "నే నది జరగబోదని చెప్పటానికి యెంతో విచారిస్తున్నాను వాసు!" అంది కుండ బ్రద్దలు కొట్టినట్లు స్పష్టంగా.

"ఏం మణీ! నీకు నేను తగనివాడినా? లేక యింకేవైనా పరిస్థితులు...?" గడప మీద చతికిలబడ్డాడు.

ఆమె కొస్త పేలవంగా నవ్వి "నువ్వు నాకు తగవన్నది కాదు ప్రశ్న; నీకు నేను తగనని మనవి చేయాల్సి వస్తూంది. నాచుట్టు అనేకగోడలు నిర్మింపబడి వున్నవి. వాటిని దూకి నువ్వు నన్ను చేరి నీ జీవిత సహభాగినిగా చేసుకోవడమన్నది వట్టి కల్ల. అలా యెన్నటికీ జరగదు. జరగటానికి యేవిధంగానూ అవకాశాలుకూడ లేవు. అసంభవమయినదాన్ని సంభవంగా చేయుపూనడమంత తెలివితక్కువ మరొకటిలేదు" అన్నది.

వాసు కొస్త విరక్తితో "నన్ను యెందు కింత బాధ పెడతావ్ మణీ! ఉన్న విషయం విషమర్చి వివరించకూడదూ? ఆ రోజు మధు వచ్చిన దగ్గర్నుంచీ చూస్తున్నాను. మీ ఇద్దరిద్దరూ నన్నెందుకింత అవస్థ పెడతారు?" అన్నాడు.

పద్మమణి పెద్దగా నిట్టూర్చి "ఇవాళ నీకు ముఖ్యంగా చెప్పక తప్పదు. ఇంతకాలం నా ఆటలు సాగాయ్... నేనొక పులటను... వేశ్యను భాయీ!" అంది.

"ఆఁ! ఇంతకాలం నా కళ్లలో దుమ్ము కొట్టావా?" అనేమాటలు అతని నోటినుండి ఊతగా బయటపడ్డాయి.

"ఆవేశపడకు వాసూ! నేను చెప్పేది పూర్తిగా విన్నతర్వాతే నువ్వు నాకే శిక్ష విధించినా సిద్ధం కాగలను. నీకు నేను తీరని ద్రోహం చేసినమాట వాస్తవమే. దీనికి లక్షక్షమాపణలు చెప్పుకున్నా తీరేది కాదని నాకు తెలుసు. నేను జన్మించినది వేశ్యకులంలోనే. అవలంబించినదా విద్యే. అయిన వాడికీ కానివాడికీ దాసోహం చెయ్యాలి వాడిచ్చే డబ్బులకోసం. ధన మదాంధులూ వస్తుంటారు, రసహీనులూ వస్తుంటారు. కవులు వచ్చి పద్యాలలో ప్రశంస చేస్తారు, కళాకారులు చిత్రాలలో నిరూపిస్తా మంటారు నా అందాన్ని. అయినా అది హేయమయిన జీవితమే. తాగి వస్తాడొకడూ;

గోపీ: "బ్రదర్ కంచరగాడి దను చూడాలని ఉందిరా. ఎలా ఉంటుందో - ఎప్పుడూ చూడ లేదు."


రామూ: గోపీ, "ఎప్పుడూ చూడ లేదా-చూసినా గుర్తించ లేదా"

గోపీ: "ఎప్పుడూ చూడ లేదురా."


రామూ: "నీబొంద రోజూ అద్దంలో చూసుకుంటూనే వున్నావుగా. ఇబ్బందల్లా కని పించేది గాడిదని గుర్తించక పోవడం."


మండివ డి. గోపాలాచార్యులువారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు-17


నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, రక్తాశ, విస్ఫుత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తులములు డబ్బి రు 3 8 0. పోస్టేజి రు.1-1-0
పి. వి. వి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.


పెప్స్
గొంతు
మరియు
గుండె
బిళ్లలను
మరు
సేవించేయడం
మీ దగ్గు త్వరితంగా పోవును
ఒక పెప్సను చప్పరించి, అందలి ఔషధముల ధర్మము జరిపే ఆవిరులను ఆఘ్రాణించండి; అవి నొప్పిపోగొట్టి, గొంతునొప్పి, రొమ్ము పడిశెమును, దగ్గు లేక బాధను కలిగించే క్రిములను చంపును. పెప్స ఉపశమనమును, శీఘ్ర నివారణను కలిగించును.
పెప్స్-వీటిలో హానికర ఔషధము లేవు.
పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.

రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
వి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
PPY-34 TEL
సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-1.






## తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము శరీరాన్ని గుల్లచేయ గలమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజాకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును ప్రథమదశలో శారీరక మానసికశ్రమ లకు ఉద్యోగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము తొడల్లో తిమ్మిరి నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పైలక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం ఆకలి గొంతు నోరు యెండుట, దురదలు కాళ్లలో వగుళ్లు తూకంతగడం శరీరమంతా పోట్లు కీళ్ల నొప్పులు, కంటిపొరలు. క్షయ గడలు రాచ పుండ్లు యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధుల మిన్నో సంభవింపవచ్చును

"వీనస్‌థారమ్" మాత్రలు వాడి అనేక వేల మంది తమబాధల నుండివివారణపొంది మృత్యు కరాళమునుండి రక్షింపబడిరి "వీనస్ థారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, ప్యాకావిత క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ థారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన అహారము తినేందుకై రోగులు యిదివరకటికి కొ మొక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

VenusResearch Laboratory (A.P.W)
P. O. Box No 587. Calcutta


# ★ రెండు గదులు ★

వాసు ఆ మైకంలో తన్నుకొంటాడు, పసవలసిందే. ఎవడి ఆజ్ఞ నైనా ఆ డబ్బుకోసం తల దాల్చి నెరవేర్చాలి. నాయకురాలు ఆజ్ఞానుసారం నడివీధిలో గజ్జకట్టి నాట్యంచేయాలి. మేము కులంలో పుట్టడం మా దోషం. మాకొక వేళ ఆ వృత్తిమీద యేవగింపు కలిగినా బలవంతంగా నయినా ఆ విద్యని అవలంబింప చేసే గుమ్రగహాలు వుంటారు. వాళ్ళు తురక దయ్యాలకుమల్లే మమ్మల్ని పట్టుకుని పీడించి పిప్పిచేస్తుంటారు. అలాటివాళ్ళ కోవలోకి చెందినవాడే ఇందాక సాహేబ్ వేషంలో తయారయి వచ్చినవాడు." ఆగిందక్కడ.

"వాడెవడో ప్రయివేట్ డిటెక్టివ్ అన్నావే?" అన్నాడు అదోలా చూస్తూ.

"అలా అంటే గాని నువ్వు నమ్మవు కనుక. ఇంచుమించు డిటెక్టివ్ చేసే పనే వీడు చేసేదీ కూడ......వృత్తిమీద విరక్తి పుట్టి బయలుదేరాను. అందరి కళ్ళూ కప్పి దూరంగా మసలవచ్చు అనుకున్నాను. కాని అది యింత అసాధ్యమైనదని నాకు మొదట్లో తెలిసిందికాదు ... అన్నట్లు మీ స్నేహితుడు మధు కూడ ఆ పరమసుఖమేదో పొందుదామని వచ్చి ఇరవై రూపాయలిచ్చి వెళ్లిపోయినవాడే" ఆగింది.

ఆమె మాటలు ఒక్కొక్కటి ఒక్కొక్క ములుకులా హృదయానికి తగిలి బాధపెడుతున్నాయ్.

పద్మమణి ఈసారి లేచి తన సామానంతా సర్దుకుంది. వీధిలోంచి కాళీరిక్షా వెడుతుంటే పిల్చింది. అందులో సామానుపడేయించింది.

"నన్నిలా నట్టేట ముంచి వెళ్లిపోతున్నావా మణీ! అందులోనూ యీ అసలు సందెవేళ" అన్నాడు అధిగమించే వ్యథతో.

పద్మమణికూడ ఉబికి బయటపడనుంకించుమున్న కన్నీటిని బలవంతంమీద ఆపుకుంటూ "నిజం తెలిసిపోయాక మనిద్దరం జీవించటం కష్టం వాసు!...నామీద యెన్నో ఆశలు పెట్టుకున్నావ్. నీ జీవితపు పథాన్ని పూలబాటగా చేసి ఆనందింపచేసి కొత్త స్వర్గాలను కల్గిస్తాననుకున్నావ్. ఆ ఆశలన్నీ అడియాసలయిపోయాయి...చివరకు ఇలా విడిచిపోతున్నందుకు నాకూ బాధగానే ఉంది. ఏమీ చెయ్యలేని అబలను. నా జీవితంలో మిమ్మల్ని మర్చిపోలేను. నా హృదయం ఎక్కడవున్నా మీ శ్రేయస్సునే ఆకాంక్షిస్తుంది. వెళ్ళిరానా మరి?" అన్నది.

మాట పెకిలిరాలేదు వాసుకు. తుదకు "వెళ్లిరా" అన్నాడు గద్గదకంఠంతో. రిక్షా నీరసంగా కదిలింది వీధిలోనుంచి...

మధు వచ్చాడు వాసుకామె వేశ్యఅనేది రూఢిగా చెప్పేద్దామని. తీరా తను చెప్పవలసరంలేకుండానే పద్మమణి, పద్మమణి సామానుతో రిక్షా తరలిపోతూండడం చూచి ఒక్క నిట్టూర్పు విడిచిపుచ్చి వాసు రూములోకి వచ్చాడు.

"కూర్చో మధూ!" అన్నాడు వాసు.

మధు కూర్చుంటూ "ఆమె వెళ్ళిపోతూందేం?" ప్రశ్నించాడు.

వాసు గాద్గదికంగా "వెళ్లిపొమ్మని నేను చెప్పలేదు మధూ! వెళ్లిపో నిశ్చయించుకుంది. వచ్చేటప్పుడెంత హఠాత్తుగా వచ్చిందో, ఇప్పుడూ అలాగేవెళ్లిపోయింది" అన్నాడు.

మధు నేలమీద వేలితో రాస్తూ "నేనొక విషయమై నిన్ను హెచ్చరిద్దామని వచ్చాను. కాని అవసరం లేకపోయింది. క్షణంలో నే అయిపోయిందాపని" అన్నాడు.

"నాకు తెలుసు మధూ! నువ్వు చెప్పదల్చుకున్న దేమిటో; అది ఆమె చెప్పి వెళ్ళిపోయింది. చిత్ర మేమిటంటే ఆమె నాతో కలిసి జీవించిన యీ కొద్ది రోజులలోనూ వేశ్యగా తెల్సుకోలేకపోయాననే. ఆ సంస్కారం, ఆ వాక్చాతుర్యంవల్ల ఎవడూ ఆమెను వేశ్యగా అనుకోలేడు. నా విషయంలో కూడ అంతే. ఆమె తను వేశ్యనని చెప్పుకున్నప్పటికీ నేనామెను ఆ దృష్టితో చూడలేకపోయాను. ఆమె నా హృదయంలో కులస్త్రీగా స్థానం ఏర్పరచుకుంది గాని, కులటగా కాదు భాయి! కులటగా కాదు. ఇకముందెప్పుడయినా తారసపడ్డా ఆమెను హీనదృష్టితో చూడలేను" అన్నాడు

మధుకూడ జాలిగా "ఆమె ఒక అభాగ్యజీవి. ఆమె కా సంస్కారం జన్మాంతర సుకృతంవల్ల కల్గినదే. ఆమెను చూచి జాలిపడతాం; ఇంకా నీవంటి సహృదయుడైతే విలపిస్తాడు ఆమె అధోగతికి. అంతకుమించి ఎక్కువ సానుభూతి ఆమెపట్ల మనం చూపగల్గేదేదీ లేదు" అన్నాడు.

ఒక పదినిముషాలు కూర్చుని మధు వెళ్లిపోయాడు.

వాసుకు ఆ రాత్రి భోజనంచెయ్య బుద్ధి కాలేదు. వెనక గదిని చూచినప్పుడల్లా ఏవో వెనకటి స్మృతులావరించి ఆవేదనపాల్జేసేవి. ఆరాత్రి ఎన్నోసార్లు ఏడ్చాడుకూడ.

మర్నాడు ఆ దుర్భర వాతావరణానికి తట్టుకోలేక రెండు గదులూ ఇంటివారికి హాండోవర్ చేసేసి లాడ్జింగు హోటలుకు మార్చేశాడు!! ★